లోకరక్షకుడు ఏసు


చీపురుపల్లి ఆంధ్రా బాప్టిస్ట్ ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


జామి మండలం వెన్నె గ్రామంలోని చర్చిలో గీతాలాపన చేస్తున్న చిన్నారులు


గంట్యాడ మండలం నరవ ఏఎంజీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు


జామి శాంతి నిలయంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్


చీపురుపల్లి ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


ఎస్.కోట ఆర్‌సీఎం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


దత్తిరాజేరు మండలం వంగర చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి


గజపతినగరం డీఎస్‌పి బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

క్రిస్మస్ వేడుకలను చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆరంభమైన క్రిస్మస్ సంబరాలు సోమ వారం రాత్రి వరకూ కొనసాగాయి. చర్చిల్లో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు, గీతాలాపన చేశారు. పాస్టర్లు ఏసు సందేశాన్ని వినిపించారు. లోక రక్షణ కోసం ఏసు ప్రభువు జన్మించారని, శాంతి, పేమతో జీవించాలని ప్రపంచానికి ఆయన ప్రబో ధించారని చెప్పారు. చీపురుపల్లి ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో రెవరెండ్ ధర్మారావు, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట పట్టణంలోని బెరాకా చర్చిలో రెవరెండ్ దేవప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి క్రైస్తవు లకు శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు తమ సన్నిహితులు, మిత్రులు, బంధువులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

– చీపురుపల్లి/గంట్యాడ/జామి/దత్తిరాజేరు/గజపతినగరం/కొత్తవలస/శృంగవరపుకోట/వేపాడ


ఎస్.కోట ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


ఎస్.కోట ఆర్‌సీఎం చర్చిలో సువార్త చెబుతున్న ఫాదర్ సుధాకర్


కొత్తవలస మండలంలోని మంగళపాలెం జంక్షన్ వద్ద చర్చిలో బాల ఏసు జననం సెట్


గజపతినగరం డీఎస్‌పి బాప్టిస్ట్ చర్చిలో సువార్త చెబుతున్న పాస్టర్లు శ్యామలరావు,తదితరులు


వేపాడ ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న భీమసింగి వేంకటేశ్వరస్వామి

జామి: ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న వేంకటేశ్వ రస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వర ప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే పుష్పగిరి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారికి క్షీరాభిషేకం, కుమ రాం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సన్మానం


ఎస్‌ఐగా ఎంపికైన కోటరావును సన్మానిస్తున్న వెన్నెపాడు గ్రామ పెద్దలు

జామి: మండలంలోని వెన్నెపాడు గ్రామానికి చెందిన రంది కోటరావు ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆయన్ని గ్రామస్తులు సోమ వారం సన్మానించారు. రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, ఎంపీటీసీ ఆర్.సత్యం, గ్రామ పెద్ద లు సాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు లు కోట రావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


మురళీకృష్ణకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: మండల కేంద్రానికి చెందిన ఓ.మురళీకృష్ణ భార్య అనారోగ్యంతో మూడు నెలల క్రితం మృతి చెందారు. ఆమె వైద్యఖర్చుల నిమిత్తం అప్పటిలో ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.3 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మండలంలోని అర్ధన్నపా లెం గ్రామం సమీపంలోని తన క్యాంప్ ఆఫీస్‌లో మృతురాలి భర్త మురళీకృష్ణకు సోమ వారం అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, సీఎం సహాయ నిధికి సిఫా ర్సు చేసిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబుకు మృతురాలి భర్త కృతజ్ఞతలు తలిపారు. జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు చిన్నరాము నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు


వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

దత్తిరాజేరు: మండలంలో గ్రామ సచివాలయ స్థాయిలో 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభం కాను న్నాయని, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు తెలిపారు. మరడాంలో సచివాలయ స్థాయి పోటీలు నిర్వహించేందు కు ఎంపిక చేసిన ఆ గ్రామ ఉన్నత పాఠశాల క్రీడామైదానాన్ని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సచివాలయాల స్థాయిలో 10 రోజుల పాటు పోటీలు నిర్వహించాలని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు రాచకిండాంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

బొండపల్లి: రాచకిండాం గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం మంగళ వారం సాయంత్రం నిర్వహించ నున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు సోమ వారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు.

క్రీడల ప్రోత్సాహానికే 'ఆడుదాం- ఆంధ్రా'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడాపోటీలను విజయవంతం చేద్దాం
- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం- ఆంధ్రా' పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీపంలోని తన క్యాంప్ కార్యాలయంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబుతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయాల స్థాయిలో 'ఆడుదాం- ఆంధ్రా' క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభం కానున్నాయని చెప్పారు. గ్రామ సచివాలయం స్థాయి నుంచి మండల,నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఈ క్రీడాపోటీలను వియవంతం చేయాలని కోరారు. జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు, కొత్తవలస, ఎల్.కోట జెడ్పీటీసీలు నెక్కల శ్రీదేవి, తూర్పాటి వరలక్ష్మి, కొత్తవలస, ఎల్.కోట, వేపాడ ఎంపీపీలు ఎన్.గోపమ్మ, జి.శ్రీనివాసరావు, డి.సత్యవంతుడు, కొత్తవలస ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, ఎల్.కోట, వేపాడ, జామి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు జి.సత్యనారాయణ, జగ్గుబాబు,జి.రవికుమార్, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి


ఐతంశెట్టి అనిల్, కొత్తవలస


తూర్పాటి అప్పల రాజు,ఎల్.కోట

శృంగవరపుకోట: వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఆ పార్టీ కొత్తవలస, ఎల్.కోట మండలాల యువజన విభాగం అధ్యక్షులు ఐతంశెట్టి అనిల్, తూర్పాటి అప్పలరాజు సోమవారం తెలిపారు. వీరిని యువజన విభాగం మండల అధ్యక్షులుగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఇటీవల నియమించింది. తమని ఈ పదవులకు ప్రతిపాదించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, పార్టీ అధినేత తమపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తామని చెప్పారు.

పార్టీ విజయానికి సైనికుల్లా పని చేయాలి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


రవికుమార్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే కడుబండి, తదితరులు

కొత్తవలస: రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరో మారు విజయఢంకా మోగించేందుకు పార్టీ యువజన విభాగాల అధ్యక్షులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. జామి మండలం యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన పిన్నింటి రవికుమార్ ఎమ్మెల్యేను అర్ధన్నపాలెంలోని క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.రవికుమార్‌ను ఎమ్మెల్యేతో పాటు డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు అభినందించారు. జామి,వేపాడ మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, జగ్గుబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, నాయకులు పల్లా భీష్మ తదితరులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీలు


విజేతలకు నగదు పురస్కారాలు అందజేస్తున్న నిర్వాహకులు

శృంగవరపుకోట: లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య జూనియర్ కళాశాల వేదికగా ' మానవ సంబంధాలపై మీడియా, మొబైల్ ప్రభావం'' అన్న అంశంపై విద్యార్థుల కు సోమవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలకు ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ, కొత్తవలస, జామి, గంట్యాడ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థు లు 110 మంది హాజరయ్యారు. విజేతలకు నిర్వాహకులు నగదు పురస్కారాలు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ధర్మవరం హైస్కూల్ విద్యార్థిని మీసాల గోపికకు రూ.5,000, ద్వితీయ స్థానంలో నిలిచిన గొల్జాం హైస్కూల్ విద్యార్థిని ఆర్.పూజితకు రూ.3,000లు, తృతీయ స్థానంలో నిలిచిన పెంట శ్రీరాంపురం పాఠశాల విద్యార్థిని సౌమ్యకు రూ.2,000, నాలుగో స్థానంలో నిలి చిన గొల్జాం హైస్కూల్ విద్యార్థి వి.హేమంత్‌కు రూ.1,500, అయిదో స్థానంలో నిలిచిన మదనా పురం మోడల్ స్కూల్ విద్యార్థిని డి.వనితకు రూ.1,000, ఆరో స్థానం నుంచి పదో స్థానం వరకు నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున నగదు బహుమతి అందజేశా రు. విజేతలకు నగదు పురస్కారాలు అందజేసేందుకు శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ విద్యార్థిని కర్రి పవిత్రలహరి ఆర్థిక సాయం చేశారని లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు సీహెచ్.శర్మ, అజ్జాడ నరేష్, వి.ఈశ్వరరావు, బి.మోహన్, రహీం షేక్‌లాల్ చెప్పారు. పలుప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో గుర్తింపు


బీపీఎం పాఠశాలలో ప్రారంభించిన సైన్స్ ల్యాబ్

- రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు

విజయనగరం: విస్తృత సేవా కార్యక్రమాలతోనే స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) అన్నారు. సోమవారం ఆయన నగరంలో పర్యటించి పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలోని కంటోన్మెంట్ బాలాజీ మార్కెట్‌లో రోటరీ క్లబ్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కోట జంక్షన్ వద్ద కూరగాయలు విక్రయించే ఆరుగురు వర్తకులకు గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం రోటరీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్లబ్ ద్వారా ఈ ఏడాది విజయనగరంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు , 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, గ్రామాలలో రక్షిత నీటి పథకాల నిర్మాణం వంటి వివిధ కార్యక్రమాలను లక్షలాది రూపాయలు వెచ్చించి చేపట్టామని చెప్పారు. సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణశాంతి, కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ తిరుమల ప్రసాద్, కార్యదర్శి నీతూ విజ్వాని, బి. సూర్యలక్ష్మి, గవర్నర్ (ఎలెక్ట్) డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్ అంచాలయ, వినోద్, రాధికారాణి, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాతగా నిలుద్దాం..

విజయనగరం: సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు ఇన్నర్ వీల్ క్లబ్ స్ఫూర్తి ప్రదాత అని క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ జి.శ్రీదేవి అన్నారు. సోమవారం ఆమె నగరంలో పర్యటించి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్త అగ్రహారంలోని పురాతన బీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సుమారు 80 వేల రూపాయల విలువచేసే పరికరాలు అందజేసి, ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం తోటపాలెంలోని కైలాస భూమిలో 90 వేల రూపాయలతో వసతులు కల్పించారు. గంట స్తంభం వద్ద గల మహిళా పార్కును పరిశీలించి 14 వేల రూపాయలతో బెంచీలు ఏర్పాటు చేశారు. విజయనగర ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు కాపుగంటి సుధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంధ్యారమతో పాటు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి


గజపతినగరం: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


గుర్ల: కోటగండ్రేడులో బీజేపీ జెండాను ఎగురవేస్తున్న ఆ పార్టీ నాయకులు

గజపతినగరం: భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని స్థానిక బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ బీజేపీ కో–కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏడు కొండల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి మండపాక భారతి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి పాగిరి గౌరీశంకర్, నాయకులు జయంతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రొట్టెలు, పండ్ల పంపిణీ

గుర్ల: వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో వృద్ధులకు బీజేపీ నాయకులు అల్లూరి రామకృష్ణరాజు, రాజేశ్ వర్మ సోమవారం రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే కోటగండ్రేడు, గుర్లలో బీజేపీ జెండాను ఎగురవేశారు.

నగర అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం


క్లాక్ టవర్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, క్లబ్ ప్రతినిధులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగర అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. కంటోన్మెంట్ ఎస్‌బీటీ మార్కెట్ జంక్షన్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన క్లాక్ టవర్‌ను సోమవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, కార్పొరేషన్ స్థాయికి అవతరించిన తర్వాత నగరానికి అదే స్థాయి హంగులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ విషయంలో రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు మరువరానివన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో స్వర్గధామం, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటయ్యాయని చెప్పారు. ఆ సమయంలో తాను శాసనసభ్యుడిగా ఉన్నానని తెలిపారు. క్లాక్ టవర్ కూడా తన హయాంలోనే ఏర్పాటు కావడం ఆనందంగా ఉందని చెప్పారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు కోరిన వెంటనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు 430 గజాల స్థలాన్ని సమీకరించి అందజేశామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ రావూరి దత్త సుబ్బారావు, అధ్యక్షులు డాక్టర్ కృష్ణశాంతి, కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్ డాక్టర్ తిరుమల ప్రసాద్, కార్యదర్శి నీతా విజ్వాణి, ప్రాజెక్ట్ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాగవంశీకుల సంక్షేమానికి ప్రాధాన్యం

- అవనాపు విక్రమ్, విజయ్

విజయనగరం: నాగవంశ సామాజికవర్గ సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని నాగవంశ సంక్షేమ సంఘ అధ్యక్షుడు అవనాపు విక్రమ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి అవనాపు విజయ్ అన్నారు. సోమవారం స్థానిక సంఘ భవనంలో సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి నెలా వృద్ధుల కోసం మెడికల్ క్యాంప్ కూడా నిర్వహిస్తామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఐ క్యాంప్ నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో నాగవంశీయుల వివాహ పరిచయ వేదిక నిర్వహించే ఆలోచనలో ఉన్నామని, సభ్యులంతా చర్చించుకుని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తమ తండ్రి స్వర్గీయ అవనాపు సూరిబాబు, పెదనాన్న అప్పలనాయుడు జ్ఞాపకార్థం అంతిమయాత్ర వాహనాన్ని సమకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాగవంశం సంక్షేమ సంఘ ప్రతినిధులు కాళ్ల గౌరీశంకర్, గాడు అప్పారావు, రామసింగు సత్య ప్రసాదరావు, గాడు భానోజీరావు, కనకల కృష్ణ, పోలుబోతు మోహనరావు, రాయన నారాయణరావు, తలడా సత్యారావు, బుగత రోజాకుమార్, నామాల సర్వేశ్వరరావు, అవనాపు శ్రీను, బొడ్డు రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.